**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 16-యేసు తుఫానును అణచుట

(Jesus Stills the Storm)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color



## *16-యేసు తుఫానును అణచుట*

## (Jesus Stills the Storm)

*మత్తయి 8:23-27*

యేసు శిష్యులలో ఎక్కువమంది జాలరులుగా ఉన్నారు గనుక వారందరు దోనెను ఏ విధంగా నడపాలో తెలిసినటువంటి వారు. అయితే ఒకసారి తుఫాను రాగా వారు దోనెను అదుపుచేయలేక పోయినారు. యేసు ఎంతో అలసినవాడై దోనె వెనుకభాగంలో గాఢనిద్ర పోతున్నాడు. ఆ దోనె అలలతో కప్పబడుచూ ఉన్నది. దోనె నీటిలో మునిగి పోతున్నదని శిష్యులు గ్రహించినారు. వారు యేసు దగ్గరకు వెళ్ళి:"ప్రభువా! మమ్ములను రక్షించు, మేము మునిగిపోతున్నాము" అని కేకలు వేసిరి. అప్పుడు యేసు, "మీరెందుకు భయపడుచున్నారు, నేను మీతో దోనెలోనే ఉన్నాను కదా! నేను మిమ్ములను కాపాడగలనని మీరెందుకు నమ్ముటలేదు" అనెను. ఆ తరువాత ఆయన గాలిని, సముద్రమును గద్దింపగా అవి మిక్కిలి నిమ్మళమాయెను. ఇక ఎటువంటి అలలు లేకుండా పోయెను. కాబట్టి యేసు దోనెలో ఉంటే ఇక ఎటువంటి భయము అక్కరలేదని యేసు శిష్యులకు అర్థమైనది.

ప్రార్థన

యేసు, నీవు నన్ను రక్షించగలవని నాకు తెలునును. ప్రతివిధమైన అపాయమునుండి నన్ను రక్షించుటకు నీ పరిశుద్ధ దేవదూతను పంపుము. యేసు నామములో ప్రార్థిస్తున్నాము, ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

లూకా 8:25

"....ఈయన గాలికిని నీళ్ళకును ఆజ్ఞాపింపగా అవి లోబడుచున్నవే......"

# కోడిపెట్ట



కోడిపెట్టలు తమ గ్రుడ్లను మరియు పిల్లలను చాలా జాగ్రత్తగా చూచుకొనును. అవి తమ గ్రుడ్లమీది కూర్చొని వాటికి వేడిని భద్రతను కలిగించి పిల్లలు బయటకు వచ్చేంతవరకు పొదుగును. పిల్లలు గ్రుడ్లనుండి బయటకు వచ్చిన తరువాత కోడిపెట్ట వాటిపై తన రెక్కను కప్పి వాటికి వేడిని కలిగించి వాటిని సురక్షితముగా కాపాడును.

యేసుకూడా తుఫానును గద్దించి కోడిపెట్ట మాదిరిగా తన శిష్యులను కాపాడి భద్రపరచినాడు.



## కీర్తనలు 107:29-31

29 దేవుడు తుఫానును ఆపివేసి, అలలను నెమ్మది
పర్చాడు.
30 సముద్రం నిమ్మళించినందుకు నావికులు సంతో
షించారు. వారు వెళ్లాల్సిన స్థలానికి దేవుడు వారిని
క్షేమంగా నడిపించాడు.
31 యెహోవా ప్రేమకోసం ఆయనకు వందనాలు
చెల్లించండి. ప్రజలకోసం యెహోవా చేసే
ఆశ్చర్యకార్యాల కోసం ఆయనకు వందనాలు
చెల్లించండి.



Translated by CLCI Bible College - Nidubrolu